మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 7.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 344 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

శుక్రవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి సాయంత్రం 4-45 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 7-43 వరకు. వర్జ్యం: ఉదయం 9-56 నుంచి పగలు 12-15 వరకు. రాహుకాలం: ఉదయం 10-36 నుంచి పగలు 12-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-33 వరకు. మృగశిర కార్తె రాత్రి 1-05 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




వీరుడు వీడ్కోలు

19 ఏండ్ల ఫుట్‌బాల్ కెరీర్‌కు ఛెత్రి గుడ్‌బై

ఆఖరి మ్యాచ్ ఆడేసిన దిగ్గజం

›14

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## కంగన చెంప చెళ్లు

చండీగఢ్ ఎయిర్‌పోర్ట్‌లో కొట్టిన మహిళా కానిస్టేబుల్

గతంలో రైతుల ధర్నాను అవమానించిందుకే కొట్టా: నిందితురాలు

పంజాబ్‌లో ఉగ్రవాదం పెరిగింది: కొత్త ఎంపీ

›7



## 8,9 తేదీల్లో చేపప్రసాదం

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పూర్తి

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

›2

## లక్ష రూపాయలు ఎప్పుడిస్తారు?

లక్నో కాంగ్రెస్ కార్యాలయం వద్ద మహిళల భారీ లైన్లు

ఎన్నికల్లో చేసిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్

ఎన్నికలకు ముందే కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణీ

›7



## ఇద్దరిని హతమార్చిన బీజేపీ నేత

వాట్సాప్ గ్రూపులో ఫొటోలు తొలగించారని దారుణం

కడ్తాల్‌లో దారుణ ఘటన

›10


## లంచానికీ ఈఎంఐలు

గుజరాత్‌లో లంచగొండి అధికారుల నయా స్కీమ్

బాధితులపై ఆర్థిక భారం పడకుండా 'ఉదారత'

ఈ ఏడాది విపరీతంగా పెరిగిన ఈ తరహా అవినీతి

›8




## బర్డ్ ఫ్లూతో తొలి మరణం

మెక్సికో దేశస్థుడి మృతి

హెచ్5ఎన్2 వైరస్ వల్లేనని డబ్ల్యూహెచ్‌వో నిర్ధారణ

›8



• తొలకరి పండుగ



రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తొలకరి వానతో పులకరించిన అన్నదాతలు సాగుకు సిద్ధమవుతున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో దుక్కి దున్నుతున్న రైతు.. విత్తనాలు నాటుతున్న మహిళలు

# రైతు భరోసా ఏదీ?

## ప్రారంభమైన వానకాలం..రైతుల ఎదురుచూపులు

- పెట్టుబడి సాయంపై ప్రభుత్వ కార్యాచరణ నిల్
- ఈ సీజన్‌లో ఎప్పుడిస్తారన్నదానిపై లేని స్పష్టత
- కొత్త నిబంధనలు పెడతామన్న సీఎం రేవంత్
- కౌలు రైతుల గుర్తింపుపైనా కొరవడిన స్పష్టత
- కొత్త దరఖాస్తుల స్వీకరణపై లేని క్లారిటీ

### ప్రాణాలు తీసిన పిడుగుల వాన

- రాష్ట్ర వ్యాప్తంగా 9 మంది మృత్యువాత
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- 3, 4 రోజుల్లో రాష్ట్రమంతటా వర్షాలు

›2

హైదరాబాద్, జూన్ 6(నమస్తే తెలంగాణ): వానకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్న రైతులు.. రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రభుత్వం వైపు నుంచి స్పష్టత కొరవడింది. పెట్టుబడి సాయం పంపిణీకి సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ ప్రారంభించలేదు. దీంతో ఎప్పటినుంచి ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నది. యాసంగి మాదిరిగానే పంట కోతలు పూర్తయ్యాక ఇస్తారా? లేక సీజన్‌కు ముందే ఇస్తారా? గతంలో మాదిరిగా రైతుబంధు కింద ఎకరాకు రూ.5 వేలు ఇస్తారా? రైతుభరోసా కింద రూ.7,500 ఇస్తారా? అనే అంశాలపై స్పష్టత కరువైంది. గత వానకాలం సీజన్‌లో కేసీఆర్ ప్రభుత్వం ›2వ పేజీలో

### కౌలు రైతులపై స్పష్టత కరువు

ప్రతి సీజన్‌లో రైతుబంధు పెట్టుబడి సాయం పంపిణీ ప్రారంభానికి ముందే అర్హులైన కొత్త రైతులను కూడా ప్రభుత్వం జాబితాలో చేర్చేది. ఇందుకోసం పంపిణీకి పది, పదిహేను రోజుల ముందు అర్హులైన కొత్త రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించేవారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అలాంటి ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో కొత్త రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ ప్రకటించకపోవడం గమనార్హం.

## ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో అవకతవకలు

- పొంతని కుదరని కౌంటింగ్ లెక్కలు
- అధికారుల తీరుపై అభ్యర్థుల అనుమానం
- ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు
- నిలదీసిన మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు
- తొలి ప్రాధాన్య ఓట్లలో తేలని ఫలితం
- తీన్మార్ మల్లన్నకు స్వల్ప ఆధిక్యం
- 2వ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి
- లెక్కిస్తున్న ద్వితీయ ప్రాధాన్య ఓట్లు
- నేటి మధ్యాహ్నానికి తుది ఫలితం



కౌంటింగ్‌పై తమ అభ్యంతరాలను ఎస్పీ చందనాదీప్తికి వివరిస్తున్న రాకేశ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి

హైదరాబాద్/నల్లగొండ ప్రతినిధి, జూన్ 6 (నమస్తే తెలంగాణ): బుధవారం ప్రారంభమైన వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఉప ఎన్నికల లెక్కింపు కొనసాగుతున్నది. గురువారం రాత్రి తొలి ప్రాధాన్యం ఓట్ల లెక్కింపు పూర్తయినప్పటికీ ఫలితం తేలలేదు. దీంతో ద్వితీయ ప్రాధాన్యం ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. అయితే, ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. వాస్తవ లెక్కలకు, నమోదు చేస్తున్న లెక్కలకు సరిపోలడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నది. కౌంటింగ్ టేబుల్ వద్ద ఓట్ల లెక్కింపునకు, ఆర్‌వో ప్రకటిస్తున్న ఓట్లకు ›2వ పేజీలో



## భవిష్యత్తు కార్యాచరణపై బీఆర్ఎస్ సమాలోచన

- ముఖ్య నేతలతో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చర్చలు
- వెన్నుపోటు పొడిచిన వారిని ఉపేక్షించొద్దు
- కఠినంగా వ్యవహరించాల్సిందే: ముఖ్యనేతలు
- దిగువశ్రేణి నేతలకు ఫోన్ చేసి కేసీఆర్ భరోసా

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు, పార్టీ ఎదుర్కొన్న పరిస్థితిపై తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌లో సమాలోచనలు మొదలైనట్టు తెలుస్తున్నది. టీఆర్ఎస్ ఆవిర్భావం అనంతరం వచ్చిన ఏ ఎన్నికల్లోనూ ఎదురుకాని పరిస్థితి ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎదురుకావడాన్ని పార్టీ అధినాయకత్వం తీవ్రంగా పరిగణిస్తున్నది. దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్న క్రమంలో ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలదే పైచేయి అవుతున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుకున్న మేరకు సీట్లు సాధించి ఉంటే రాష్ట్ర హక్కుల సాధన కోసం పోరాడే అవకాశం లభించి ఉండేదన్న అభిప్రాయాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొన్న రోడ్డు షోలు, బహిరంగ సభలకు ఇసుకవేస్తే రాలనంత జనం వచ్చారు. కానీ అవన్నీ ఓట్ల రూపంలో బదిలీ కాకపోవడంతో లోపం ఎక్కడ జరిగిందోనన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతున్నది. ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లు, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పోలైన ఓట్ల శాతంలో గణనీయమైన మార్పు కనిపిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లు లోక్‌సభ ఎన్నికల్లో కూడా వచ్చి ఉంటే.. కనీసం 5 నుంచి 6 స్థానాలు దక్కేవి. అప్పుడు తెలంగాణ హక్కుల రక్షణకు భరోసా లభించేది. ఇప్పుడు ఆ అవకాశాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందా ›5వ పేజీలో

# బదిలీల బుగులు

## రాష్ట్రవ్యాప్తంగా అయోమయంలో అధికార యంత్రాంగం

- ఎక్కడికక్కడ స్తంభించిన పాలన.. ఫైళ్లు ముట్టుకోని అధికారులు
- ప్రభుత్వం మారడంతో గతంలోనే ఓసారి సమూల మార్పులు
- ఆపై వరుస ఎన్నికల దరిమిలా సీరియస్‌గా తీసుకోని సర్కారు
- తాజాగా కోడ్ ముగియడంతో మళ్లీ మార్పులకు రంగం సిద్ధం
- ఆర్నెల్లలోనే రెండోసారి భారీ బదిలీలతో యంత్రాంగం బెంబేలు
- సాగు సీజన్, పాఠశాలల పునఃప్రారంభ సమయంలో సందిగ్ధం

*ప్రభుత్వం మారగానే భారీఎత్తున బదిలీలు.. ఆపై వరుస ఎన్నికలు.. ఇప్పుడు?! మళ్లీ పెద్దఎత్తున బదిలీలకు రంగం సిద్ధం?! వెరసి రాష్ట్రంలో గత ఆర్నెల్లుగా పాలన స్తంభించిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ స్థాయి మొదలు సచివాలయం వరకు కీలకమైన దస్త్రాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారు కావడం ఒకవంతైతే.. ప్రజలకు మౌలికవసతుల కల్పనలో కించిత్తు పురోగతి కనిపించడం లేదు.*



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆర్నెల్లుగా పాలనా వ్యవస్థలో అయోమయం నెలకొన్నదనేది బహిరంగ రహస్యం. రేవంత్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎంవో మొదలు అన్ని శాఖల్లో భారీఎత్తున అధికారులకు స్థానచలనం కల్పించారు. ప్రతి రాష్ట్రంలో ఎలాగూ ఇదే తరహా బదిలీల ప్రక్రియ ఉంటున్నందున.. ఇది రేవంత్ మార్కు అని ప్రజలు సర్దుకున్నారు. అయితే, రాష్ట్రంలో ›5వ పేజీలో



సిరిసిల్ల అర్బన్ బ్యాంకు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల విజయసంకేతం

## సిరిసిల్ల అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం

- 12 స్థానాల్లో 8 మంది అభ్యర్థులు గెలుపు
- బీఆర్ఎస్‌కే ఇండిపెండెంట్ అభ్యర్థి మద్దతు
- బీఆర్ఎస్ డైరెక్టర్ కిడ్నాప్‌కు బీజేపీ యత్నం
- పోలీసుల లాఠీచార్జి.. నేతలకు గాయాలు ›2

## గ్రూప్-1 పరీక్షకు 897 కేంద్రాలు

- హాజరుకానున్న 4.03 లక్షల మంది అభ్యర్థులు
- నోడల్ ఆఫీసర్‌గా అదనపు కలెక్టర్, ఒక పోలీస్ అధికారి
- ప్రతి 20 కేంద్రాలకు ఒక రీజినల్ కో-ఆర్డినేటర్
- పరీక్షల ఏర్పాట్లపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ఈ నెల 9న సజావుగా నిర్వహించాలని అధికారులను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం ఆమె గ్రూప్-1 ఏర్పాట్లపై సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రూప్-1 ›10వ పేజీలో

## మోదీకి 'సంకీర్ణ' సెగ

- ప్రభుత్వం ఏర్పాటు కాకముందే ఎన్డీయే కూటమిలో కాక మొదలు
- అగ్నిపథ్ పథకాన్ని సమీక్షించాలన్న భాగస్వామ్య పక్షాలు జేడీయూ, ఎల్జీపీ
- కన్వీనర్ పోస్ట్ డిమాండ్ చేస్తున్న టీడీపీ

›7



## మోదీ ప్రమాణం 9కి మార్పు!

- ప్రమాణానికి వివిధ దేశాధినేతలకు ఆహ్వానం
- నేడు ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశం
- తమ నేతగా మోదీని ఎన్నుకోనున్న ఎంపీలు

›7